క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్


తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డీటీ కరుణశ్రీ

కూసుమంచి: కూసుమంచి నూతన తహసీల్దార్‌గా రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఖమ్మం అర్బన్ నుండి బదిలీపై కూసుమంచి రాగా డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీతో పాటు ఇతర సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

అన్నదానం


క్యూకట్టిన భక్త జనం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్ రోడ్డులోని శ్రీ విశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులు అందించే విరాళాలతో ప్రతీ సోమవారం అన్నదానం నిర్వహిస్తున్నట్టు ఆలయ బాధ్యుడు, కార్పోరేటర్ నాగండ్లకోటి తెలిపారు.

ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందించాలి


సమావేశానికి హాజరైన నాయకులు

రఘునాథపాలెం: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసి భూములకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి రఘునాథపాలెం మండలానికి నీరందించాలని అఖిల భారత ఐక్య రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు సంఘం మండల ప్రథమ మహాసభ సోమవారం చింతగుర్తిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు గ్యారంటీ చట్టాన్ని తీసుకురావాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారస్సులను అమలు చేయాలన్నారు. పత్తి రైతులకు క్రెడిట్ కార్డులు, ఉచిత వైద్యం అందించాలన్నారు. లచ్చిరం తండా, దోనబండ, ఈర్లపూడి, చింతగుర్తి, గణేశ్వరం గ్రామాల భూములపై ప్రభుత్వం బోర్లు వేయడానికి అనుమతించాలని, ఓల్డ్ పటా పుస్తకాల ఆధారంగా సర్వే నెంబర్లను రీఓపెన్ చేయాలని కోరారు. మండల నూతన అధ్యక్షుడిగా షేక్ మదర్ సాహెబ్, కార్యదర్శిగా కుప్పాల చిన రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు గుర్రం అచ్చయ్య, కోలేటి నాగేశ్వరరావు, ఆవుల మంగతాయి, మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, మండల కార్యదర్శి కెలోతు లక్ష్మణ్, డివిజన్ కార్యదర్శి ధరావత్ లక్ష్మణ్, అధ్యక్షుడు గుగులోత్ తేజ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	హిట్: ది థర్డ్ కేస్, ఏసీఈ
వినోద	సింగిల్
సాయిరాం	ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్
ఆదిత్య	యమదొంగ, 23 (ఇరవైమూడు)
శ్రీనివాస	మిషన్ ఇంపాజిబుల్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	4
వంకాయ	20		20
బెండకాయ	20	పాలకూర	4
పచ్చిమిర్చి	36		20
కాకర	56	చుక్కకూర	3
బీర	46		20
దొండ	16	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	108	గోంగూర	4
గోరుచిక్కుడు	50		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	35		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	36		30
క్యారెట్	40	పుదీన	1
క్యాప్సికం	56		20
బీట్‌రూట్	26	-ఖమ్మం వ్యవసాయం	

ముమ్మరంగా ఉపాధి పనులు

- పనుల్లో వేలాది మంది కూలీలు
- రైతులకు ప్రయోజనకరంగా తొలిసారి బావుల తవ్వకం


ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

కూసుమంచి: ఉపాధి హామీ పనులు మండలంలో ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ పనుల్లో ప్రతీ రోజు సుమారు 5 వేల మంది కూలీలు పాల్గొంటున్నారు. దీంతో కూలీలకు ఉపాధి దొరకడమే కాకుండా ఆ పనులతో రైతులకు ప్రయోజనం చేకూరి పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులు వ్యవసాయ సీజన్ ప్రారంభం వరకు కొనసాగనున్నాయి.

మరిన్ని అభివృద్ధి పనులు

ఉపాధి పనుల్లో గ్రామాల అభివృద్ధిలో భాగంగా మరికొన్ని పనులను చేపడుతున్నారు. పశువుల షెడ్లు నిర్మాణం, పౌల్ట్రీ (కోళ్ల) షెడ్లు, ఇంకుడు గుంతల తవ్వకం, ఇందిరమ్మ గృహాలకు మరుగుదొడ్ల నిర్మాణం, ఫారం పాండ్లు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం, మొక్కలు నాటించటం లాంటి పనులు చేపడుతున్నారు. దీనిలో భాగంగా పండ్ల తోటల పెంపకానికి తోడ్పాటు అందజేస్తున్నారు. ఉపాధి పనులతో ఇటు ప్రజలకు రైతులకు ప్రయోజనం చేకూరుతుండగా కూలీలకు ఉపాధి దొరుకుతుంది.

సద్వినియోగం చేసుకోవాలి


ఉపాధి పనులను రైతులతో పాటు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఈ పనులతో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నాం. కూలీలకు ఇబ్బందులు లేకుండా పనులు కల్పిస్తున్నాం. రైతులు పండ్ల తోటల పెంపకానికి ముందుకు వస్తే అన్ని వనరులు కల్పిస్తాం. – బోజెడ్ల అప్పారావు, ఏపీఓ

బావి తవ్విస్తున్నారు...


నాకు ఉపాధి పథకం ద్వారా బావి తవ్వకం మంజూరు అయింది. మా చేలో బావిని తవ్విస్తున్నారు. నేను తవ్వించాలంటే లక్షల రూపాయలు కావాలి. నాకు ఖర్చు లేకుండా బావిని తవ్విస్తున్నారు. నీళ్ల ఇబ్బంది తొలగిపోయింది.

– సల్వాది రాములు, రైతు, పెద్దపోచారం

తొలిసారిగా బావులకు చోటు..


పెద్దపోచారంలో తవ్వుతున్న వ్యవసాయ బావి

ఈ సంవత్సరం పనుల్లో భాగంగా వ్యవసాయ బావుల తవ్వకానికి అవకాశం కల్పించారు. చిన్నకారు రైతులకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఒక్కో బావి తవ్వకానికి రూ.3.5 లక్షలు కేటాయిస్తున్నారు. ఈ బావిని కూలీల సాయంతో తవ్విస్తున్నారు. కాగా జిల్లాలో తొలి బావిని మండలంలోని పెద్ద పోచారం గ్రామానికి చెందిన సలవాది రాములు వ్యవసాయ క్షేత్రంలో తవ్విస్తున్నారు. 4 మీటర్ల వ్యాసార్థంతో జియాలజిస్ట్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం నీళ్ల పడే ప్రాంతంలోనే బావిని తవ్విస్తున్నారు. దీంతో సదరు రైతుకు రూ.3.5 లక్షల ప్రయోజనాన్ని ఈ పథకంతో అందజేస్తున్నారు. బావి తవ్వకంతో సాగునీటి ఇబ్బందులు తప్పనున్నాయి. బావుల తవ్వకం పనులు ముమ్మందు ఊపందుకోనున్నాయి.

రైతులకు బహుళ ప్రయోజనకరంగా..

మండలంలో కొనసాగుతున్న పనులు రైతులకు ప్రయోజనం చేకూర్చుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా రైతుల పొలాలకు దారి (రోడ్డు) నిర్మించడం, కొత్త పొలాలకు కట్టలు పోయించడం, కందకాలు తవ్వించడం, వరదనీరు బయటకు వెళ్లేలా డైవర్షన్ కాల్వలు, సాగునీరు సరఫరా చేసే కాల్వలు తవ్వించటం, భూమి చదును చేయించడం లాంటి పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులు రైతులకు ఎలాంటి ఖర్చు లేకుండా కొనసాగుతుండటంతో వారికి లబ్ధి చేకూరుతుంది. అనేక మంది రైతులు తమ పొలాల్లో ఉపాధి కూలీల ద్వారా పనులు చేయించుకుంటుండగా కూలీలకు చేతినిండా పని దొరుకుతుంది.


కూసుమంచిలో చేలకు రోడ్డు నిర్మాణం

రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కోరం కనకయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి: రైతుల క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం కామేపల్లి పీఏసీఎస్ సొసైటీ కార్యాలయంలో ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అందించిన విత్తనాలను, స్థానిక రైతువేదికలో కల్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా అండగా ఉంటుందని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందిస్తుందన్నారు. కామేపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ప్రతీ పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ తారాదేవి, సీఈఓ నాగయ్య, ఏఈఓ శ్రీకన్య, నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, ధరావత్ అనురాధ, దొడ్డ వేణు, మాలోత్ సరిరాం నాయక్, ప్రేమ్‌కుమార్, వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ సమాచారం..

గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల స్వీకరణ..


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కేఎంసీ కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి కమిషనర్ అభిషేక్ అగస్త్య ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్ సంబంధిత అధికారులకు వాటిని అందజేసి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. కమాన్ బజార్‌కు చెందిన సత్యం తనకు పన్ను అధికంగా వస్తుందని ఫిర్యాదు చేశారు. రామన్నపేటకు చెందిన అశోక్ తన ఇంటి నంబర్ తప్పుగా నమోదుగా ఉందని కమిషనర్‌కు వివరించారు. గ్రీవెన్స్‌లో 30 ఫిర్యాదులు అందగా వాటిలో 17 రెవెన్యూ విభాగానికి సంబంధించినవే ఉన్నాయి.


షాదీఖానా గోడను తొలగిస్తున్న దృశ్యం

రోడ్డు విస్తరణ పనులు షురూ..

నగరంలోని ఖమ్మం పాత మున్సిపాలిటీ నుంచి రైల్వేస్టేషన్ వరకు రోడ్డు విస్తరణ పనులు కేఎంసీ అధికారులు సోమవారం ప్రారంభించారు. పనుల్లో భాగంగా రైల్వేస్టేషన్ రోడ్డులోని మార్కింగ్ చేసిన గోడలను, భవనాలను తొలగించే పనులు చేపట్టారు. తొలి రోజు ఉర్దూ షాదీఖానా నుండి పనులను ప్రారంభించగా అధికారులు పర్యవేక్షించారు.

పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ..

నగరంలో పారిశుద్ధ్య పనులు నిర్వర్తించే కార్మికులకు కేఎంసీలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పనుల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలా పనులు నిర్వర్తించాలి, పారిశుద్ధ్య పనులకు పరికరాలను ఎలా ఉపయోగించాలి వంటి వాటిని నమస్తే సంస్థ ప్రతినిధులు వివరించారు. కార్మికులు తప్పనిసరిగా గ్లౌస్‌లు, బూట్లు వాడాలని సూచించారు.

మున్నేరు వరద ముంపు నివారణకు చర్యలు


మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసరెడ్డి

ఖమ్మంరూరల్: మున్నేరు వరద ముప్పు నివారణకు ముందస్తు చర్యలు, ప్రణాళిక తయారు చేస్తున్నట్లు ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ పరిధిలో మున్నేరు వరద ముంపు ప్రాంతాన్ని ఐదు సెక్టార్‌లుగా విభజించి ఐదుగురు గెజిటెడ్ అధికారులను, సెక్టోరియల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ప్రతీ సెక్టార్‌కు అన్ని శాఖల అధికారులతో పాటు గజ ఈతగాళ్లతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో తహసీల్దార్ పి. రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిపై నిర్లక్ష్యం

- మొక్కుబడిగా హాజరవుతున్న అధికారులు


ప్రజావాణిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ యర్రయ్య

నేలకొండపల్లి: మండల స్థాయిలోనే చాలా వరకు సమస్యలను పరిష్కరించుకోవాలనే లక్ష్యంతో మండల కేంద్రంలో ఏర్పాటుచేస్తున్న ప్రజావాణి అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో నీరుకారుతుంది. ప్రజావాణికి మండల స్థాయి అధికారులు డుమ్మా కొడుతుండగా కొన్ని శాఖల అధికారులు వారికి బదులు కింద స్థాయి సిబ్బందిని పంపించి చేతులు దులుపుకుంటున్నారు. ఒక రెవెన్యూ అధికారులు భూ భారతి పని ఉందంటూ ఆ పనికే అంకితం అవుతుండగా, ఐసీడీఎస్, ట్రాన్స్‌కో, ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. ఇక పోలీస్, ఎక్సైజ్, సివిల్ సప్లయి సోషల్ వెల్ఫేర్, అటవీ, ఆర్అండ్‌బీ, పశు వైద్యశాఖ తదితర శాఖలు మొక్కుబడిగా తీసుకుంటున్నారు. కింద స్థాయి సిబ్బందిని పంపించటంతో సమస్యలు చెప్పుకుందామని వచ్చిన వారు దరఖాస్తులు ఇవ్వకుండానే వెనుదిరుగుతున్నారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

వసతిగృహం శంకుస్థాపనకు తరలిరావాలి


మాట్లాడుతున్న నెహ్రూ

నేలకొండపల్లి: రఘునాథపాలెంలో ఈనెల 29 నిర్వహించనున్న గౌడ వసతి గృహం నిర్మాణ శంకుస్థాపనకు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో సోమవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.. సంఘం జిల్లా కార్యదర్శి మార్కం లింగయ్య, శ్రీనివాస్, వంశీ, జెర్రిపోతుల సత్యనారాయణ, హుస్సేన్, పోలంపల్లి నాగేశ్వరరావు, భాస్కర్, కాసాని సతీష్, పుల్లయ్య, మహేష్, వెంకటేష్, రామ్మూర్తి, పుష్పలత పాల్గొన్నారు.

పట్టాలు ఇచ్చిన వారికి స్థలాలు చూపించాలి

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించని వారికి స్థలాలు కేటాయించాలని కోరుతూ సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ లూథర్ విల్సన్‌కు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో 2004లో 130 మందికి పట్టాలిచ్చి ఇంతవరకు భూమి చూపించలేదని, ఇళ్లు వస్తే అందులో కట్టుకోవాలని ఎదురుచూస్తున్న ప్రజలకు అన్యాయము జరుగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలన్నారు. పార్టీ మండల కార్యదర్శి శ్రీను, నాయకులు కొమ్ము నాగేశ్వరరావు, నాగార్జున, సురేష్, దొడ్డ లింగస్వామి, నెర్సుల వెంకటేష్, రాము, శంకర్, ముత్తయ్య పాల్గొన్నారు.

ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో వివాదం

నేలకొండపల్లి: మండలంలోని చెన్నారంలో ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పత్రాల పంపిణీ సందర్భంగా వివాదం చోటు చేసుకుంది. గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేస్తుండగా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులను కాదని ఇష్టానుసారంగా వ్యవహరించడంపై కొందరు అభ్యంతరం తెలిపారు. మాజీ సర్పంచ్ షేక్ మస్తాన్, సొసైటీ మాజీ చైర్మన్ చింతనిప్పు సైదులు తదితరులు సంబంధిత అధికారులను నిలదీశారు. వేదికపైకి నాయకులను ఆహ్వానించాలని కోరగా, అదే మాదిరి పిలవడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ లింగా, పంచాయతీ కార్యదర్శి ఎస్.రవి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ప్యానల్ న్యాయవాదిగా రాంబాబు


ఖమ్మం లీగల్: యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్యానల్ అడ్వకేట్‌గా ఖమ్మం నగరానికి చెందిన న్యాయవాది వెక్కిరాల రాంబాబును నియమిస్తూ చీఫ్ మేనేజర్ కె.నర్సింహారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయనకు న్యాయవాదులు తాళ్లూరి దిలీప్, కునాటి చంద్రశేఖర్, తుళ్లూరి కృష్ణారావు, దారేల్లి బసవయ్య, తెల్లపుట్ట జమలయ్య, పొడకండ్ల సీతారాములు అభినందనలు తెలిపారు.

శతాధిక వృద్ధుడు మృతి

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురంతండాకు చెందిన శతాధిక వృద్ధుడు భూక్యా పెద్ద సైదులు(100) సోమవారం మృతి చెందాడు. ఆయనకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు అయన మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు.

నివాళి


నివాళులర్పిస్తున్న సాధన సమితి, తదితరులు

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ జనసభ నాయకురాలు బెల్లి లలిత, కులనిర్మూలన పోరాట సిద్ధాంతకర్త మారోజు వీరన్నల వర్ధంతి సందర్భంగా సోమవారం వీరనారీమణుల సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం సంఘం కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు భద్రు నాయక్ సంజీవరావు, నాగేశ్వరరావు, రవీందర్, వీరేంద్ర నాయక్, శ్రీనివాస్ నాయక్, రవి, వీరనారి మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు ఉపేంద్ర బాయ్, జ్యోతి, ప్రవీణ్, ఝాన్సీ, సావిత్రి, కవిత సుదా, శ్రీదేవి, సరోజిని, సుభద్ర, రమణి, రోహిణి, సంధ్య, శిరీష ఉన్నారు.

ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

నేలకొండపల్లి: సిమెంట్, ఐరన్, ఇసుక ధరల పెరుగుదలను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. మన్నె కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, కాశంగి వెంకటేశ్వర్లు, కందరబోయిన గోపి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ


విత్తనాలు పంపిణీ చేస్తున్న చైర్మన్, ఏఓ

తిరుమలాయపాలెం: పంటల సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి పచ్చిరొట్ట ఎరువులతో భూసారాన్ని పెంపొందించుకోవాలని తిరుమలాయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ అన్నారు. సోమవారం సొసైటీ కార్యాలయంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏఓ నారెడ్డి సీతారాంరెడ్డి, సొసైటీ సిబ్బంది దాసయ్య ఎఈఓలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో నెరవేరుతున్న సొంతింటి కల

నేలకొండపల్లి: కాంగ్రెస్ హయాంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలంలోని మోటాపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సోమవారం మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండవకప్పి ఆహ్వానించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, వెంకన్న, బొందయ్య, వాసు, మధు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల సెక్రటరీని తక్షణమే తొలగించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: తక్షణమే గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణిని తొలగించాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురుకుల విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తూ ఇంటర్ కళాశాలలను తొలగించడం, అదేవిధంగా 12 ఏండ్లుగా గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించడం దుర్మార్గమన్నారు. ఈ మేరకు సోమవారం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ గురుకులాలతో ఎంతోమంది పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్థోమత లేకనే ఎస్సీ గురుకులాల్లో చదువుకుంటున్నారని, అలాంటి విద్యార్థులకు ఇంటర్ విద్యను దూరం చేయడం సమంజసం కాదన్నారు. తొలగించిన కాంట్రాక్ట్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్ ప్రసాద్, పేరాల వెంకటేష్, అనిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

కామేపల్లి: అంగన్‌వాడీల టీచర్స్ హెల్పర్స్ హక్కుల కోసం ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు అన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు స్థాయి అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ కార్యకర్తల శిక్షణా తరగతులు మండలంలోని గోవింద్రాల బంజరలో సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ కృషి ఫలితంగా గర్భిణీ, శిశు మరణాల సంఖ్య తగ్గిందని, వారి సమస్యల పరిష్కారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతామహాలక్ష్మీ, ఝాన్సీ, మరియమ్మ, లక్ష్మీ, ఉషా ఉన్నారు.

బైపాస్‌ను ముంచేస్తున్న మురుగు

- వేసవి కాలంలో నిత్యం అవస్థలు
- వర్షాలు పడితే మరింత అధ్వానంగా పరిస్థితి



రహదారిపై చేరిన మురుగునీరు

ఖమ్మం అర్బన్: నగరం ఒక వైపు అభివృద్ధి, పచ్చదనం, పరిశుభ్రతతో ముందుకు సాగుతుంటే.. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల లేక పోవడం ప్రజలను ఇబ్బందుల బాట పట్టిస్తోంది. నగర నడిసెంటర్‌లోని ఎన్టీఆర్ జంక్షన్ నుండి శ్రీశ్రీ సర్కిల్ వైపు వేళ్లే మార్గం బైపాస్ రోడ్డులో ఎస్సీ బాలుర హాస్టల్ సమీపంలో డ్రెయినేజీ సమస్య జనజీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. ప్రస్తుతం డ్రెయిన్ నిర్మాణం జరుగుతున్న ప్రదేశానికి ఆనుకొని ఉన్న ఈ ప్రాంతంలో డ్రెయినేజీ సక్రమంగా లేకపోవడంతో మురికినీరు రోడ్డుపైకి ఎక్కి నిలిచిపోతోంది. సమీపంలోని ప్రశాంతి నగర్ కాలనీతో పాటు హాస్టల్ వద్ద నుంచి వచ్చే మురుగు రహదారిపై ప్రవహించి తారు రోడ్డుపై దారులు కనిపించకుండా చెత్త పేరుకుపోయింది. దీంతో నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. తీవ్ర దుర్గంధంతో హాస్టల్ విద్యార్థులు, స్థానిక కాలనీ వాసులు ముక్కు మూసుకొని ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

పట్టించుకోని అధికారులు..

వేసవిలోనే మురుగు ఇలా రోడ్డుపైకి రావడం చూస్తే వానాకాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. పగటి సమయంలోనే ఇబ్బందిగా ఉండే ఈ ప్రాంతంలో రాత్రి సమయంలో రాకపోకలు సాగించాలంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం కనిపించలేదు. ముఖ్య రహదారి అయిన ఈ మార్గంలో డ్రెయిన్ నిర్మాణం జరుగుతున్న సమయంలోనే తాత్కాలిక చర్యలు తీసుకుని మురుగు నిల్వలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. శాశ్వతంగా డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలని, ఆర్అండ్‌బీ, కార్పొరేషన్ సంయుక్త అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. నిత్యం ఈ రహదారిపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు సైతం రాకపోకలు సాగిస్తుంటారు. సమస్య మరింత జఠిలం కాకముందే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


నీరు నిలిచి పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కలు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 వైరా ఐ. రాందాస్ - 98898 8184
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957